# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :54 బుధవారం 19-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## ధాన్యం కొనుగోలు కేంద్రం ( ఐకెపి ) ప్రారంభోత్సవం.





రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.
రైతు పండించే ప్రతి సన్న వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.
ఏపిఎం రణపొంగు వెంకన్న, సిసి బానోత్ చిన్న.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, రెడ్లకుంట. నవంబర్ 18 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో సోమవారం మార్కెట్ కమిటీ ( ఐకెపి ) సభ్యులు నాగమణి, విజయ రాణి, సౌజన్య, మౌనిక, వివోఏ పి. సువర్ణ (ట్యాబ్ ఆపరేటర్) మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో ఏపీఎం రణపొంగు వెంకన్న చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రంను ( ఐకెపి ) ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులుగా ఏపిఎం రణపొంగు వెంకన్న, సిసి బానోతు చిన్న పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి రైతు పండించే ప్రతి సన్న వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు పండించే ప్రతి గింజను (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని, మన తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో "మాట తప్పని" "మడిమ తిప్పని" అనే నినాదంతో మన రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉంటేనే మన రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతులు పండించే కింటా ధాన్యమునకు బోనస్ గా 500 రూపాయలు ప్రకటించి గతంలో ఇచ్చి, ఇప్పుడు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, రైతులు ఏమి అధర్య పడవద్దని, ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహించువారు రైతులను తాలు, తేమ అనే సాకులతో ఇబ్బందులకు గురి చేయవద్దని వారిని ఎలాంటి ఇబ్బందులు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎనకాడదని వారు ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ బానోత్ చిన్న, వివోఏ పి. సువర్ణ ( ట్యాబ్ ఆపరేటర్ ), గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రైతులు మల్లెల నిరంజన్ రావు, మల్లెల కర్ణయ్య, మల్లెల ప్రసాద్ రావు, గంగవరపు లక్ష్మణరావు, చిత్తలూరి పిచ్చయ్య, మల్లెల మల్లయ్య, మల్లెల రామారావు, సత్యనారాయణ, రవి, అంబ్రిష్, పొందూరు రామారావు, మార్కెట్ కమిటీ ( ఐకెపి ) నాగమణి, విజయ రాణి, సౌజన్య, మౌనిక, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాకు ఆకలి బాధ కష్టం తెలుసు...



నేను అయితే గొప్పవాణ్ణి ధనవంతుని కాదు.... నాకు ఆకలి బాధ కష్టం తెలుసు...
అందుకే నాలా బాధపడుతూ ఆకలితో ఉండకూడదు అని నాకు ఉన్నదాంట్లో నాకు తెలిసిన దాంట్లో కొంచెం నా వంతు సహాయం.....
అందరు బాగుండాలి అందులో నేనుండాలి అనుకునే వ్యక్తిని....

శేఖర్ నసిఐబి డీజేఫ్ అబీజేఫ్ సిసిఐన టీ.స్ ఏ.పి సీఈఓ మరియు ఇంటర్నేషనల్ డాన్స్ రికార్డ్స్ హెూల్డర్

## సజీవంగా రండి - జీవితం పట్ల మన ఆకాంక్ష





మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం...
జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సజీవంగా రండి నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి రోడ్డు భద్రతా భావాన్ని పెంపొందించడానికి మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ టౌన్ నందు ఉన్న అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ వాహన డ్రైవర్లు పాల్గొని పెద్ద సంఖ్యలో స్పందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ మాట్లాడుతూ ...సజీవంగా రండి అనేది నినాదం మాత్రమే కాదు ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే కుటుంబాల ఆశ" అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికాలు కావు, అవి మన నిర్లక్ష్యం, వేగం, అజాగ్రత్త వల్ల జరుగుతాయి. హెల్మెట్ అనేది కేవలం చట్టం కాదు, ప్రాణాన్ని కాపాడే ఆయుధం. డ్రంక్ %డ% డ్రైవ్ వల్ల అనేక కుటుంబాలు నాశనం అవుతున్నాయని హెచ్చరించారు. ఆటోడ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలి.అత్యవసరం లేకుండా మొబైల్ వాడకం, ఓవర్ స్పీడ్, తప్పు దిశలో డ్రైవింగ్ చేయొద్దని సూచించారు.సేఫ్టీ ఫస్ట్ మీ కోసం ఎదురు చూసే ఇంటివాళ్లు ఉన్నారు, కాబట్టి జాగ్రత్తగా ప్రయాణించండి" అని ఆటో డ్రైవర్లకు సందేశమిచ్చారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఇటువంటియ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు.అనంతరం, మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి యువత దూరంగా ఉండాలని, "నిషేధానికి నా వంతు" అనే ప్రతిజ్ఞను అందరితో చేయించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ కిషన్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇంచార్జి డిఎస్పి గిరిబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాములు యాదవ్, ఎండి బాబు మియా, అబ్దుల్లా ఖాదర్, ఆటోడ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అభిషేకాలు, ఆకు పూజలు.

చిలుకూరు కాలవొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. నవంబర్ 18 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలోగల కాలువొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుభ మంగళవారం కార్తీక మాసం చివరి 4 వ మంగళవారం సందర్భంగా మన చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీ ఆంజనేయం, ప్రసన్నాంజనేయం, జైశ్రీరామ్ అంటూ స్మరిస్తూ మొక్కలు తీర్చుకుంటూ, స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకు పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చెంచాపట్నం రజనీకాంత్ ఆచార్య ఈరోజు భక్తులు చేత ప్రత్యేకంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు ఆలయం కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యుల సహాయ సహకారాల తో వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదాన కార్యక్రమమునకు కోదాడ వాస్తవ్యులు శ్రీ కొల్లు రామచంద్రయ్య - శ్రీ ధరణి, వారి కుటుంబ సభ్యులు 5,101/- రూపాయలు, మరియు హుజూర్ నగర్ వాస్తవ్యులు శ్రీ తమ్మర సైదిరెడ్డి-పద్మావతి దంపతులు వారి కుటుంబ సభ్యులు 5,116/- రూపాయలు నగదు పూర్వకంగా అందించి, వారు పాల్గొన్నారు. ఇట్టి అన్నదానం కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యులు మాదారపు లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, చలమయ్య గారి శ్రీను, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, గోపయ్య, వీరభద్రం, రోజా భవానీ, లక్ష్మీ లావణ్య మంగమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆలయం సంప్రదాయం ప్రకారం అన్నదాన కార్యక్రమకు సహకరించి, సహాయం అందించిన భక్తులకు స్వామి వారి దివ్య ఆశీస్సులతో,మెమొంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం చైర్మన్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, చిలుకూరు గ్రామస్తులు, కోదాడ, హుజూర్ నగర్, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

# ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ ధ్యేయం.

**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి.**
**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.**



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, వాయిల సింగారం. నవంబర్ 18 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియోజకవర్గం స్థాయిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల సందర్భంగా సుడిగాలి పర్యటనతో తిరుగుతూ అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో నూతన పల్లె దవాఖాన గ్రామీణ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా పాల్గొని వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు ప్రభుత్వం చేపట్టిందని, కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో నూతన పల్లె దవాఖాన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామాన్ని ఏర్పాటు చేయడంలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకం అని అన్నారు. రోగులకు చికిత్స చేసేందుకు ప్రతి గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె దవాఖాన కేంద్రాలు ప్రజల ఆరోగ్య క్షేమం కొరకు నిర్మించామని ప్రైవేటు ఆసుపత్రుల్లో నిరుపేదలైన వారు వైద్యం కొరకు వేల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం కొరకు పల్లె పల్లెన ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో 450 చదరపు అడుగుల విస్తర్ణంలో సుమారు 20 లక్షల రూపాయలతో వ్యయంతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సూర్యాపేట డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ ,అనంతగిరి మండల మాజీ ఎంపీపీ చందూరు వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నాౖతీ

# సిపిఐ వందవ వార్షికోత్సవాలకు విస్తృతంగా ప్రచారం




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ నవంబర్ 18 :- సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవాలకు మరియు ఈనెల రానున్న ప్రచార జాతకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు తెలియజేశారు. మంగళవారం నాడు వాల్ రైటింగ్ రాస్తున్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కరపత్రాల ద్వారా వాల్ రైటింగ్ ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోను సిపిఐ 100వ వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు గిరిజన తండాల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని, సిపిఐ పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ సంఘాలలో వారిని సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. 2014 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యంగా కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని కోట్ల ఉ ద్యోగాలు ఇస్తామని లీటర్ పెట్రోల్, డీజిల్ 50 రూపాయలకే అందిస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాల రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుందని ఆరు దశాబ్దాలుగా ప్రజల, కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి ,బ్యాంకులను, టెలికాం, గనులు చివరికి రక్షణ రంగం, పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేసేందుకు నడుం బిగించారని దేశ సంపదను అంబానీ, అదాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ము రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీనివాస్, ఎస్ కె హజరత్ ఉన్నారు.

# జిల్లా వాసికి అంతర్జాతీయ గుర్తింపు



**మారు మూల గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయిలో సెమినార్**
**సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రావుల కృష్ణ కు పలువురి ప్రశంశలు**
**హైదరాబాద్ విశ్వవిద్యాలయ పరిశోధకులకు అంతర్జాతీయ గుర్తింపు**
**జర్మనీలో సుస్థిర విద్యపై ప్రదర్శన**
**లిక్రైమ్ కౌంటర్ న్యూస్, సూర్యాపేటలినవంబర్ 18**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగానికి చెందిన డాక్టర్ రావుల కృష్ణయ్య , పరిశోధక విద్యార్థిని సాక్షి సంయుక్తంగా చేసిన పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది.“ దేశీయ పద్ధతులు, సృజనాత్మక బోధన, కథలు చెప్పడం ద్వారా ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధిని మెరుగుపర్చడం” అనే శీర్షికతో వీరు రూపొందించిన పరిశోధనా పత్రం, జర్మన్ కమిషన్ ఫర్ యునెస్కో మరియు జర్మన్ రెక్టర్స్ కాన్ఫరెన్స్ సంయుక్తంగా జర్మనీలోని హానోవర్ నగరంలో నవంబర్ 19-21 మధ్య నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో సమర్పణకు ఎంపికైంది. డాక్టర్ కృష్ణయ్య ఈ సదస్సులో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. స్వదేశీ జ్ఞాన వ్యవస్థలు, కథా పద్ధతులు, కళా ఆధారిత బోధనా విధానాలు ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధికి ఎలా తోడ్పడతాయనే అంశాన్ని ఈ అధ్యయనం ప్రతిపాదించడం విశేషం. పరిశోధన నాణ్యతను గుర్తిస్తూ నిర్వాహకులు 600 ఇ యు ఆర్ గ్రాంట్ మంజూరు చేశారు.ఈ విజయంతో సృజనాత్మక బోధన, సాంస్కృతిక ఆధారిత విద్యా విధానాలు, సస్టైనబిలిటీ అధ్యయనాలకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రోత్సాహం మరోసారి ప్రతిఫలించింది. సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలంలోని యం.వి. సింగారం గ్రామంలో పుట్టి ఎన్నో కష్టాలను, పేదరికాన్ని అధిగమిస్తూ పశువుల కాపరి, సెక్యూరిటీ గార్డ్, విద్యా వాలంటీర్‌గా ప్రారంభించి, డిగ్రీ, పీజీ, పీహెచ్.డి పూర్తి చేసి, నేడు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎదిగిన డాక్టర్ కృష్ణయ్య సాధించిన ఈ విజయం అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం డాక్టర్ రావుల కృష్ణయ్య , పరిశోధకులు సాక్షిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారు జర్మనీలో చేసే ప్రదర్శనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

**దశలవారీగా గ్రామాల అభివృద్ధికి కృషి... ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**




క్రైమ్ కౌంటర్ న్యూస్ మునగాల, కృష్ణానగర్. నవంబర్ 18 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ స్థానిక శాసన సభ్యురాలు పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా శ్రమిస్తూ, నియోజకవర్గ ప్రజలు తాను తోబుట్టువులుగా భావిస్తూ, మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో మన కోదాడ నియోజకవర్గాన్ని మన తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచాలని కంకణం కట్టుకొని మంగళవారం నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా పలు మండలాల్లో గ్రామ స్థాయిలో పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భావించి నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయిస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణా నగర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక నాయకులతో కలసి వారు ప్రారంభించారు. గ్రామపంచాయతీ భవనానికి స్థలదాత ఇచ్చిన బేతం లక్ష్మారెడ్డిని అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించుకొని నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామంలో ప్రజలకు అనుగుణంగా మౌలిక వసతులు రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాసర్ల కోటేశ్వరరావు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, వేనేపల్లి వీరబాబు, పనస విజయ్ కుమార్, కొమ్ము ఈదరావ్, ఉప్పుల జానకి రెడ్డి, మాతంగి బసవయ్య, కృష్ణ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేతం రామిరెడ్డి, కృష్ణ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, కోదాడ పిఎసిఎస్ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.